తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 10 - 10 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 5



# 36వ అఖిల భారత రైతు మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజావారధి/శాలిగౌరారం

అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభలను విజయవంతం చేయాలని జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. మహాసభల నిధుల సేకరణలో భాగంగా శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరిగే మహాసభలకు 29 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తారని, రైతు సమస్యలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చిస్తారన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు జాతీయ సంపదను దోచిపెడుతోందని విమర్శించారు. రైతుకు మద్దతు ధర చట్టం చేయాలని, వ్యవసాయ విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చలకాని మల్లయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిరపంగి ఆంజనేయులు, జిల్లా సీనియర్ నాయకులు కల్లూరు లింగయ్య, డెంకల లింగయ్య, వార్డు మెంబర్ బల్లెం సత్తెమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# జేఎంజే, గీతాంజలి స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండల కేంద్రంలోని జేఎంజే, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జేఎంజే పాఠశాల ఇంచార్జ్ పంతంగి జానయ్య, ప్రిన్సిపల్ వెంగలి జానయ్య, గీతాంజలి కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్వరరావు, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, కన్నె రాజాలు, నరేందర్, సువర్ణ, డెంకల వెంకటమ్మ, నాగలక్ష్మి, చైతన్య, మమత, శివరంజని, వెన్నెల, మంజుల, సరిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
శనివారం
జనరల్ న్యూస్
10 - 10 - 2026




# మీ టికెట్ యాప్ ప్రారంభం

## యాప్‌ను ప్రారంభించిన నల్గొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య

ప్రజావారధి/శాలిగౌరారం

ఆర్టీసీ ప్రయాణికులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు మీ టికెట్ యాప్‌ను తీసుకొచ్చామని ఆర్టీసీ నల్గొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య అన్నారు. ఆర్టీసీ నల్గొండ బస్టాండ్ ఆవరణలో శుక్రవారం మీ టికెట్ యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా నల్గొండ నుంచి హైదరాబాద్ (దిల్ సుఖ్ నగర్) మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు బస్టాండ్‌లో క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా సులభంగా ఆన్‌లైన్‌లోనే టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణికులు బస్సులో లేదా డిపోలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి మీ టికెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ లో ప్రయాణ వివరాలు నమోదు చేసి ఆన్‌లైన్ చెల్లింపు పూర్తి చేయగానే డిజిటల్ టికెట్ లభిస్తుందన్నారు. ప్రయాణ సమయంలో ఆ టికెట్ ను డ్రైవర్‌కు చూపించి సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.హుస్సేన్, ఏడీసీ ఎం.శౌరయ్య, కె.వెంకన్న, ఎన్.ఎస్.రజిత, జోసెఫ్, నిరంజన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

## సీపీఎం మండల కార్యదర్శి వెంకటనర్సు



ప్రజావారధి/మోత్కూరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిస్కంలు నష్టాలను పూడ్చుకునే పేరుతో ట్రూఅప్ చార్జీల రూపంలో ప్రజలపై అదనపు భారం మోపుతుందని, 2026 నవంబర్ నెలలో యూనిట్ కు 30 పైసల చొప్పున, డిసెంబర్ నుండి యూనిట్‌కు 50 పైసల చొప్పున పెంచాలని నిర్ణయించడం ప్రజల నడ్డి విరచడమేనన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ సంస్థల అసమర్థ నిర్వహణను సాకుగా చూపి ప్రజలపై అదనపు భారాన్ని మోపడం సరికాదని, ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నా రని, కరెంట్ చార్జీల పెంపుతో ప్రజలపై మరింత భారం మోపడమేనన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థల నుండి డిస్కంలకు రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలను రాబట్టడంలో విద్యుత్‌శాఖ పూర్తిగా విఫలమైందని, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం దుర్మార్గమని విమర్శించారు. తక్షణమే యూనిట్ల మీద అదనపు పెంపుదల ప్రతిప్రాదనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక





## రేషన్ డీలర్ల సంఘం

# మోత్కూరు ఐఎంజీ పాయింట్ కమిటీ ఎన్నిక

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు రేషన్ బియ్యం గోదాం స్టాక్ పాయింట్ పరిధిలోని మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాల పరిధిలోని రేషన్ డీలర్లు మోత్కూరు ఐఎంజీ పాయింట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం మోత్కూరులో జి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాలుగు మండలాల పరిధిలోని 86 రేషన్ షాపుల డీలర్లు పాల్గొనగా, జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య, కార్యదర్శి సుర్వి వెంకటేష్, జిల్లా నాయకులు మన్నె యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మోత్కూరు ఐఎంజీ పాయింట్ కమిటీ నూతన అధ్యక్షునిగా వల్లాల సైదులు, కార్యదర్శిగా పోచం ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షునిగా అండెం కృష్ణారెడ్డి, కోశాధికారిగా అభిరాములు, కార్యవర్గ సభ్యులుగా పి.వెంకట్‌రెడ్డి, ఉప్పల శ్రీనివాస్, సత్యనారాయణ, సిహెచ్.మనోహర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం 1398/2014 నూతన సభ్యత్వాలను సభ్యులకు అందజేశారు. నూతన కమిటీ సభ్యులను నాలుగు మండలాల అధ్యక్షులు, రేషన్ డీలర్లు సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మోత్కూరు మండల అధ్యక్షుడు జి.లక్ష్మయ్య, గుండాల మండల అధ్యక్షుడు హరికిషన్,

- నూతన అధ్యక్షునిగా వల్లాల సైదులు
- కార్యదర్శిగా పోచం ప్రవీణ్‌కుమార్

ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడు అల్లూరి వెంకన్న, అడ్డగూడూరు అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బచ్చు రమేష్, టి.నర్సిరెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, వెంకన్న, సైదులు, వెంకట్ రెడ్డి, ఎ.యాదిరెడ్డి, పురుషోత్తం, సిహెచ్.శ్రీకాంత్, పద్మారెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
10 - 10 - 2026

# మోత్కూరులో గౌడ సంఘం మినీ ఫంక్షన్ హాల్ పనులు ప్రారంభం



- పనులను ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి
- కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేసిన మంత్రి వెంకటరెడ్డి

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గౌడ సంఘం మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేశారని కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్నగౌడ్, బీసు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను శుక్రవారం కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం మంత్రి వెంకట్‌రెడ్డిని కలువగా ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేసి వెంటనే రూ.10 లక్షల నగదు అందజేశారని తెలిపారు. మంత్రి మంజూరు చేసిన నిధులతో మున్సిపాలిటీలోని 11వ వార్డు అన్నెపు బజారులో 1982లో మోత్కూరు తాలూకా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 10 గుంటల స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. నిర్మాణ బాధ్యతలను మంత్రి వెంకట్‌రెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డికి అప్పగించారని, రూ.10 లక్షలతో పనులు ప్రారంభించి 50శాతం నిర్మాణం పూర్తయిన వెంటనే మరో రూ.10 లక్షలు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. గౌడ సంఘం మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి వెంకట్ రెడ్డికి వారితో పాటు గౌడ సంఘం అధ్యక్షుడు మొరిగాల సురేష్, డైరెక్టర్లు బొడిగె శ్రీహరి, మాజీ అధ్యక్షుడు బుర్ర యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మొరిగాల శ్రీను, మొరిగాల సోమన్న, మొరిగాల మహంకాళి, సుదగాని ఆంజనేయులు, ఎరుకల జహంగీర్, మొరిగాల అశోక్, కోతి ప్రవీణ్, దూడల హరిబాబు, చిలుకూరి వెంకటేష్, కోల నవీన్, కాంగ్రెస్ నాయకులు వెంట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
10 - 10 - 2026

# పాలడుగు ప్రభుత్వ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పాలడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆడారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, ఆటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. బతుకమ్మ వేడుకలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు మన పండుగల విశిష్టతను తెలియజేయడానికి విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంతటి భగవంతు, ప్రధానోపాధ్యాయులు వెంకటగిరి, ఏపీసీ చైర్మన్ శైలజ, రిటైర్డ్ హెచ్ఎం కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.